క్లుప్తంగా

సీసీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి గ్రామశివారులోని గోనె మైసమ్మ ఆలయం వద్ద జాతర ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. జాతరకు వచ్చే వేలాది భక్తుల కోసం సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, ఉత్సవకమిటీ సభ్యులు మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం దేవాలయం చుట్టూ సీసీ పనులను సర్పంచ్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు శేఖాగౌడ్, అశోక్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శ్రవణ్‌కుమార్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి ఆహ్వానం

ఈ నెల 23 నుంచి ప్రారంభంకానున్న మైసమ్మ ఉత్సవాలకు రావాలని ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి హైదరాబాద్‌లో ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.

వరిగుంతంలో రక్తదాన శిబిరం



కొల్చారం(నర్సాపూర్): అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండలంలోని వరిగుంతం గ్రామంలో అంబేడ్కర్ సేవా సమితి, జెడ్పీటీసీ మేఘమాల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో దాదాపు 31 మంది తమ రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేశ్, కొల్చారం ఆస్పత్రి సూపరింటెండెంట్ రమేశ్, అంబేడ్కర్ సేవా సమితి సభ్యులు, మెదక్ ఏరియా హాస్పిటల్ మెడికల్ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సన్మానం



ఎల్లంను సన్మానిస్తున్న అదనపు కలెక్టర్లు

చేగుంట(తూప్రాన్): మండలంలో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన కొమ్ము ఎల్లంను కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్‌లు ప్రతిమాసింగ్, రమేశ్ సన్మానించారు. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గయాసొద్దీన్‌ను సహారా చారిటబుల్ ట్రస్ట్ తరఫున అంబేడ్కర్ రత్న ప్రశంసా పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.

నాణేలతో జై భీం నేమ్ ప్లేట్



నేమ్ ప్లేట్‌తో నాయకులు

నర్సాపూర్: పట్టణానికి చెందిన లైబ్రేరియన్ యాదగిరి పలు నాణేలతో జై భీం అనే నేమ్ ప్లేట్ తయారు చేశారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం నాణేలతో తయారు చేసిన నేమ్ ప్లేట్‌ను ప్రదర్శించగా, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి తదితరులు యాదగిరిని అభినందించారు.

చిన్నశంకరంపేటలో ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో ముస్లింలు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ముస్లింలకు స్థానిక హోటల్ నిర్వాహకుడు హఫీజ్ శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మజీద్ సదర్ హఫీజ్, ముస్లిం పెద్దలు లతీఫ్, షాదుల్, ఇమ్రాన్, అస్లాం, కలీద్, ఫరీద్ తదితరులున్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

కొండపాక(గజ్వేల్): కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కిరణ్ కుమార్‌చారి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మంగోల్ గ్రామంలో ఈనెల 17 నుంచి 26 వరకు ప్రభుత్వం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్న దృష్ట్యా శుక్రవారం గ్రామ పంచాయితీ వద్ద అవగాహన సదస్సును నిర్వహించారు. అంధత్వ నివారణకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు.

రాజ్యాంగ ప్రదాత.. భారత భాగ్య విధాత

నర్సాపూర్: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ పలువురు బీజేపీ నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇదిలా ఉండగా తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎంఈఓ బుచ్చానాయక్, సంఘం నాయకులు రాంచందర్ తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే.. మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ అధ్యక్షురాలు జ్యోతి, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, అశోక్‌గౌడ్, కార్యాలయ సూపరింటెండెంట్ మనోహర్ తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు

కోర్టు ఆవరణలో..

అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అంబేడ్కర్ చిత్రపటానికి జడ్జి కె.అనితతో పాటు పలువురు న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జడ్జి అనిత మాట్లాడుతూ.. అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాతగా భారత దేశం గర్వించదగ్గ మహనీయునిగా, ప్రపంచ దేశాలు గరి్వంచ దగ్గ వ్యక్తి అని, గొప్ప మహనీయుడని కొనియాడారు.

శివ్వంపేట(నర్సాపూర్): భారత రాజ్యాంగ నిర్మాణ దాత అంబేడ్కర్ గొప్ప వ్యక్తి అని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని రత్నపూర్ గ్రామంలో అంబేడ్కర్ సంఘం ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని వారు అవిష్కరించారు. రత్నపూర్, బిజ్లిపూర్ గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు నెలకొల్పిన నిర్వాహకులకు బీఆర్‌ఎస్‌వీ జిల్లా ఇన్‌చార్జ్ సుధీర్‌రెడ్డి రూ.10 వేల చొప్పున నగదు అందజేశారు. మండల కేంద్రం శివ్వంపేటలో అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, ఆత్మకమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లావణ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రమణగౌడ్, ఎంపీటీసీ వాణిరాంమోహన్‌రెడ్డి, సర్పంచ్ సలామ్మ, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు స్వామి, మైసయ్య, కిషన్, రమేశ్, పోచయ్య, కుంట రాజు తదితరులు ఉన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: అంబేడ్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలో హెడ్ పోస్టాఫీస్ వద్ద దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ చిత్రపటానికి ఎమ్మెల్సీ శేరిసుభాష్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా దళిత సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు అలాగే బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. మెదక్ మున్సిపల్ కార్యాలయంతో పాటు పట్టణంలోని 19వ వార్డులో అంబేడ్కర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. అలాగే మెదక్ ప్రెస్‌క్లబ్ భవనంలో నివాళులర్పించిన వారిలో క్లబ్ మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, గౌరవాధ్యక్షుడు కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారి, గౌరవ సలహా దారులు గోపాల్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, రాజశేఖర్, నవీన్, వికాస్, కోశాధికారి సంగమేశ్వర్, మాజీ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు. అలాగే బీజేపీ కార్యాలయంలో నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): అంబేడ్కర్ తోనే నేడు దళిత, గిరిజన, బహుజన వర్గాలతో పాటు సకల జనులకు ఆర్థిక, సామాజిక న్యాయం జరిగిందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. మాసాయిపేట మండలం రామంతాపూర్ గ్రామంలో జాతీయ రహదారి 44 పక్కన ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, సర్పంచ్ ప్రణీత, ఎంపీటీసీ శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్‌లు ప్రతాప్‌రెడ్డి, వెంకటరెడ్డి, అంబేడ్కర్ సంఘం మండలాధ్యక్షుడు యాదగిరి పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో నివాళులర్పించిన వారిలో మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, సహకార సంఘం చైర్మన్ చంద్రం, సీఐటీయూ జిల్లా నాయకురాలు బాలమణి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎమ్మార్పీఎస్ నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో బుజ్రాన్‌పల్లిలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వారిలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు సురేష్‌షెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, మండలాధ్యక్షుడు మధు, సర్పంచ్ బూదెమ్మవిఠల్, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షుడు జనార్దన్, నాయకులు తదితరులున్నారు.

పాపన్నపేట(మెదక్): మండలంలోని మల్లంపేటలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరణలో మైనంపల్లి స్వచ్ఛంద సేవా సంస్థ అధిపతి మైనంపల్లి రోహిత్ హాజరై మాట్లాడారు. సర్పంచ్ బాపురెడ్డి, ప్రధాన వక్త నరేందర్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ రామస్వామి, నాగరాజు, విగ్రహదాత హృదయ రంజన్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మడూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు.

రేగోడ్(మెదక్): మహనీయుడు అంబేడ్కర్ చూపిన బాటలో నడవాలని సాహసం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ముప్పారం ప్రకాశం అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని రేగోడ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. అదే విధంగా టి.లింగంపల్లిలో చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని దళిత సంఘాల నాయకుడు దేవరాజ్ ప్రారంభించారు. అలాగే ఐకేపీ కార్యాలయంలో అధికారులు ఆయనను చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు కిషన్, జెడ్పీటీసీ సభ్యుడు యాదగిరి, కోఆప్షన్ సభ్యుడు చోటుమియా, సర్పంచ్ నర్సింలు, మాజీ కోఆప్షన్ సభ్యుడు మొహిజొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: పట్టణంలో జై భీం సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశం, టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ రమణరావు, ఆయా పార్టీల నాయకులు నాగరాజు, సర్వేష్ పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): రత్నపూర్‌లో అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరిస్తున్న సునీతారెడ్డి, మదన్‌రెడ్డి



నర్సాపూర్: కోర్టులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్జి, న్యాయవాదులు



నర్సాపూర్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



తూప్రాన్: పట్టణ కేంద్రంలో ..



వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తి-రామంతాపూర్‌లో...



మెదక్ మున్సిపాలిటీ: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్



పాపన్నపేట(మెదక్): మాట్లాడుతున్న రోహిత్



మెదక్ మున్సిపాలిటీ: ప్రెస్‌క్లబ్ భవన్‌లో..



నర్సాపూర్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



రేగోడ్(మెదక్): మాట్లాడుతున్న డాక్టర్ ముప్పారం ప్రకాశం



పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో ..



కాడిపల్లి(నర్సాపూర్): అంగన్‌వాడీ కేంద్రంలో..



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో..



కొల్చారం(నర్సాపూర్): పైతరలో ..



పెద్దశంకరంపేట(మెదక్): అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సురేష్‌షెట్కార్



నిజాంపేట(మెదక్): మండలంలో ..



రామాయంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలో ..



రామాయంపేట(మెదక్): అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



చిన్నశంకరంపేట(మెదక్): మండలంలో..



టేక్మాల్(మెదక్): మండలంలో..

వైభవంగా వేంకటేశ్వర బ్రహ్మోత్సవాలు



పెద్దశంకరంపేట(మెదక్): హోమం నిర్వహిస్తున్న భక్తులు

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని శ్రీ గోదా సహిత లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఉత్సవాలు శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, హోమాన్ని నిర్వహించారు. శనివారం శ్రీ వేంకటేశ్వర కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, కేంద్ర ఎఫ్‌సీఐ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలోని వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి చక్రస్నానం, అభిషేకం, హోమం, విష్ణు సహస్రనామ పారాయణం, శ్రీ పుష్పయాగం నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మకర్త సురేష్, నగేష్, కూనరాములు, ఆలయ అర్చకుడు వాసుదేవచారి, చిన్నజీయర్ శిష్యబృందం పాల్గొన్నారు.



చేగుంట(తూప్రాన్): పుష్పయాగం నిర్వహిస్తున్న అర్చకులు

సంక్షిప్త వార్తలు

◆ చేయూత



శివ్వంపేట(నర్సాపూర్): ఆపదలో ఉన్న కుటుంబాలకు తన వంతు చేయూత తప్పకుండా అందిస్తానని జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అన్నారు. మండలంలోని రత్నపూర్ గ్రామానికి చెందిన చాకలి శంకరయ్య ప్రమాదంలో కాలు విరగడంతో చికిత్స కోసం రూ.5 వేల నగదు ఇచ్చారు. జగ్యా తండాకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన దేసవత్ లక్ష్మి మృతి చెందింది. దీంతో ఆ కుటుంబ సభ్యులకు రూ. 5 వేలు బాధిత కుటుంబానికి అందజేశారు. సర్పంచ్‌లు శ్రీనివాస్‌గౌడ్, సాలమ్మ, సోనీ ఎంపీటీసీ వాణి,రాంమోహన్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

◆ ఆర్థిక సాయం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్‌లో శుక్రవారం కోర్పోల్ భూమయ్య(63) గుండెపోటుతో మృతి చెందాడు. భూమయ్య మృతి విషయం తెలుసుకున్న గ్రామ ముదిరాజ్ సేవా సమితి సభ్యులు మృతుడి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సేవా సమితి సభ్యులు హన్మంత్, గంగాధర్, వేణు, నారాయణ, దశరథ్, అనిల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్: మండల వనరుల కేంద్రంలో పార్ట్ టైం అటెండర్‌గా విధులు నిర్వర్తిస్తూ అస్వస్థతకు గురైన కిష్టయ్యకు పలువురు ఉపాధ్యాయులు శుక్రవారం ఆర్థికసాయం అందజేశారు. కిష్టయ్య ఇటీవల పక్షవాతం వ్యాధి బారిన విషయం తెలుసుకున్న మండల పీఆర్టీయూ నాయకులు లక్ష్మీనారాయణ, చందర్, సామ్యానాయక్, లాలు, చెన్న, ఇంతియాజ్ తదితరులు కిష్టయ్య ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం చేశారు. కేజీబీవీ ఉద్యోగి స్వరూపరాణి తన వంతుగా రూ 1,000 సాయం అందజేశారు.

బహుమతి అందజేత



బహుమతి అందుకుంటున్న వరలక్ష్మి

పాపన్నపేట(మెదక్): అంబేడ్కర్ జయంతి సందర్భంగా మెదక్‌లో నిర్వహించిన వ్యాస రచన పోటీలో కుర్తివాడ ఉన్నత పాఠశాల విద్యార్థిని వరలక్ష్మికి ద్వితీయ బహుమతిని శుక్రవారం అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్, జాయింట్ కలెక్టర్ రమేశ్ అందజేశారు. హెచ్ఎం అంజాగౌడ్ విద్యార్థినిని అభినందించారు.

చిన్నశంకరంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా కృష్ణాగౌడ్

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం చిన్నశంకరంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా చెన్నగౌని కృష్ణాగౌడ్ ఎన్నికయ్యారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో కృష్ణాగౌడ్ అధ్యక్షుడిగా, అరుణ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. సీనియర్ జర్నలిస్టులు చంద్రంగౌడ్, ఎంకన్న, శ్యామ్, సుధాకర్, నరేందర్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా 'బీఆర్‌ఎస్'

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలం వీరోజిపల్లికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీకార్యకర్త పల్లెబోయిన రాములు చనిపోయాడు. దీంతో వారి కుటుంబానికి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మురళిపంతులు, రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్, సర్పంచ్ రుక్కుంబాయి రవీందర్, మాజీ సర్పంచ్ కిషన్‌సేట్, అమర్ ఉన్నారు.



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

'అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి'

శివ్వంపేట(నర్సాపూర్): మీడియాలో పనిచేస్తున్న అర్హులైన వారందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు బి. రవి అన్నారు. శుక్రవారం జేఎస్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండల ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన అక్రిడిటేషన్ కార్డుదారులతో పాటు సీనియర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు నివేదించనున్నట్లు చెప్పారు. గతంలో ఇళ్ల స్థలాలు పొందిన వారు మరల ఇళ్ల స్థలాలు పొందేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని వారికి ఇవ్వకూడదని తీర్మానాలు చేశారు. మండల విలేకర్లు మల్లేశ్, అజీజ్, నట్‌రాజ్‌గౌడ్, వెంకటేశ్, రాజు, పోచగౌడ్, కిషోర్‌గౌడ్, బాలేశ్, మహేశ్‌గౌడ్, ప్రకాశ్, వెంకట్‌స్వామి, సురేశ్, విరేశ్ తదితరులుపాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవి

విరాళం

శివ్వంపేట(నర్సాపూర్): గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు ఏనర్పాటు చేసిన నిర్వాహకులకు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సుధీర్‌రెడ్డి శుక్రవారం నగదు అందజేశారు. బిజ్లిపూర్, రత్నపూర్ గ్రామాల్లో అంబేడ్కర్ విగ్రహాలు నెలకొల్పగా నిర్వాహకులకు రూ.10 వేల చొప్పున నగదు అందజేశారు.

